నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
శనివారం | ఏప్రిల్ 13, 2024 | www.navatelangana.com

రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దు : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-పర్వతగిరి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులకు గురి చేయవద్దని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి సూచించారు.మండలం లోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆమె సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు సిబ్బంది తో మాట్లాడారు. రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులకు గురి చేయొద్దు అని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. రైతులు నాణ్యమైన దాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన ధరను పొందాలని చెప్పారు. తేమశాతం 17శాతంకంటే తక్కువగా ఉంటే, వెంటనే కాంటాలు పెట్టి, రవాణా చేసి, ట్యాబ్‌లో ఎంట్రీ చేసి రైతుకు డబ్బులు వచ్చే విధంగా చూడాలని సూచించారు. అనంతరం మండలంలోని ఏనుగల్‌లోని విజయలక్ష్మి రైస్ మిల్,మారుతి రైస్‌మిల్లులను సందర్శించి ప్రభుత్వానికి సరఫరా చేసే బియ్యాన్ని త్వరగా అందించాలని మిల్లుల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి, డిఎంఒ సంధ్యారాణి, డిసిఎస్ఓ శివప్రసాద్ రెడ్డి,తహశీల్దార్ తాడబోయిన వెంకటస్వామి, డిపిఎం భవాని, ఏపిఎం తోటకూరి కృష్ణమూర్తి సీసీలు సుధాకర్, కాంతయ్య వీఓఏలు రజిత, జ్యోతి, రమేష్, కరుణ, కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత గడువులో బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి : జీడబ్ల్యుఎంసీ కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

నిర్దేశిత గడువులో బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాంపూర్ డంపింగ్ యార్డును క్షేత్ర స్థాయి లో కొనసాగుతున్న బయోమైనింగ్ ప్రక్రియను కమీ షనర్ పరిశీలించారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ జూన్ మాసాంతానికి బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, 3లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేయాల్సి ఉండ గా ఇప్పటి వరకు1.87 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త ప్రాసేసింగ్ మాత్రమే పూర్తి చేయడం జరిగిందని, ప్రతిరోజు 2 మెట్రిక్ టన్నుల చొప్పున లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తూ గడువులోగా పూర్తి చేయాలని, ప్రతిరోజు పూర్తిచేసిన చెత్త ప్రాసెసింగ్ సంబంధిత సమాచారాన్ని అందజేయాలని, బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ ల నుండి చెత్తను సేకరించి డంప్‌యార్డ్‌కు తరలించే క్రమంలో రోడ్డు పైన చెత్త పడకుండా వుండేలా వాహనాల పైన కవర్లను ఏర్పాటు చేసేలా చూడాలని ముఖ్య ఆరోగ్యాధికారిని ఆదేశించారు. అనంతరం ప్రశాంత్ నగర్‌లో 15 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నిర్వహించబడుతున్న సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ట్రీట్మెంట్ పనితీరు విధానాన్ని అధికా రులను అ డిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు కమీషనర్‌కుప్లాంట్ పని తీరును వివరిస్తూ ప్రతి రోజూ 5ఎంఎల్డి మురికి నీటిని శుద్ధికరి స్తున్నట్లు తెలిపారు. కమిషనర్ వెంట ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజే ష్, ఎస్ఇ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్, సానిటరీ సూపర్వైజర్ పసునూరి భాస్కర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని కొత్తూరు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన మొక్కజొన్న పంట రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు అన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన మొక్కజొన్న పంటలను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులను ఓదార్చి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. షార్ట్ సర్క్యూట్‌తో నాలుగు ఎకరాల పంట కోత దశలో కాలిపోయిందని, ఎకరానికి సుమారు 40 క్వింటాల మొక్కజొన్న కాలీ బూడిదైందని, పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించకపోయిన కనీసం పెట్టుబడి సహాయంగా నైనా నష్టపరిహారం అందించేందుకు తగు చర్యలు చేపట్టి రైతులకు అండగా ఉంటామన్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నష్టపోయిన పంటలను పరిశీలించాలని కోరారు. ఆయన వెంట జాటోత్ నరసింహ, కోరె రాములు,ఆరె సంపత్, నాలుగు లక్ష్మణ్, నాంచారి కుమారస్వామి, రాజేంద్రప్రసాద్,జంగిలి రాజు, కుమార్,మద్దూరి మొగిలి,దొంతరబోయిన రవి, బాలు, నరేష్ తదితర రైతులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి సబ్ స్టేషన్ పరిధిలో శనివారం నెలవారి నిర్వహణ పనులు చేయుటకై, ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు ఉదయము 8-00 గంటల నుండి 11-30 గంటల వరకు సరఫరా నిలిపివేయబడునట్లు పర్వత గిరి ఏడీఈ చంద్రమౌళి, ఏఈ హరీష్ లు ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి విద్యుత్ సప్లై నిలిపివేత కారణంగా రైతులు, ప్రజలు సహకరించాలని వారు కోరారు.

కాంగ్రెస్ పార్టీలో పరువురి చేరికలు

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా ఎమ్మెల్యే రేవూరి ఆయన నివాసంలో వారికి కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో బస్కె సాంబయ్య, కందుకూరి రమేష్, మామునూరి సుధాకర్, మామునూరు శ్రీనివాస్, తగరపు రఘు,తగరపు మహేందర్ రఘు,బస్కే సుధాకర్ పై కుటుంబాలు చేరడం జరిగింది. సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులమై పార్టీలో చేరామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, శ్రీనివాస్, సాయిలి ప్రభాకర్, నాగారపు స్వామి గోపాల్, జక్కుల సరిత, బస్కే సుధాకర్, రవి, స్వామి కిరణ్ పాల్గొన్నారు.

అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

నవతెలంగాణ-నెక్కొండ

గత బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అడ్డుకుంటున్నాడని బిఆర్ఎస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ అన్నారు. అలంకానిపేట గ్రామంలో బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలని బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలుపడాన్ని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా నెక్కొండలో విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అశోక్ మాట్లాడారు. గత ప్రభుత్వం అలంకానిపేట గ్రామం నుంచి పెద్దకొర్పోల్ మీదుగా చిన్నకొర్పోల్ గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణం కోసం నాబార్డు నిధులతో మంజూరైందని ఈ రోడ్డు పనులకు గతంలో టెండర్లను పిలిచినా ఎవరు టెండర్లలో పాల్గొనలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులను అడ్డుకుంటుందని బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలుపడం సరికాదన్నారు. అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సముద్రాల కనకయ్య, మాదాసు రామ్మూర్తి, మాజీ ఉప సర్పంచ్ ఆకుల ఉప్పలయ్య, కోల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీని ఓడించి వామపక్ష లౌకికశక్తులను గెలిపించాలి

- **సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య**



నవతెలంగాణ-వరంగల్

బీజేపీని ఓడించండి వామపక్ష లౌకిక శక్తులను గెలిపించండి అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉర్సుగుట్ట సీపీఐ (ఎం) కార్యాలయం లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తానని, నిరుద్యోగులకు ప్రతిఏటా 2 కోట్ల ఉద్యోగాలను కల్పిస్తానని ప్రభుత్వ రంగ సంస్థ లను కాపాడుతానని విదేశాలలో ఉన్న నల్ల ధనాన్ని వెలికి తీసి భారతదేశంలోని పేదలందరికీ రూ.15 లక్షలు ఉచితంగా వారి బ్యాంకు అకౌంట్లో జమచేస్తానని, దేశంలో అవినీతి లేకుండా చూస్తా నని వాగ్దానాలు ఇచ్చారన్నారు. ఈ పదేళ్లలో విదేశాలలో ఉన్న నల్లధనాన్ని వెలికి తెచ్చింది లేదన్నారు. పేద ప్రజల అకౌంట్లో జమ చేసింది లేదన్నారు. ఇప్పటివరకు 20 కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సిన బీజేపీ ప్రభుత్వం వేలాది ఉద్యోగాలు కూడా కల్పించలేకపోయిందన్నారు.

వ్యవసాయ రంగానికి చేయూతనియాల్సింది పోయి కార్పొరేటీకరణ చేయడంకోసం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తే దానికి సంవత్సర కాలంగా సుమారు 750 మంది రైతులు ప్రాణత్యాగం చేసి వేలాది మంది రైతులు ఉద్యమాలు చేస్తే పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు గా విభ జించి యాజమాన్యాలకు కార్పొరేట్ శక్తులకు దోపిడీచేసే విధంగా చట్టాలు మార్చిన చరిత్ర బీజేపీకి ఉందని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యబద్ధంగా వివిధ రాష్ట్రాలలో ఎన్నికైన ప్రాంతీయ పార్టీలను విచ్చిన్నం చేసే విధంగా ప్రయత్నాలు చేసి ఆ రాష్ట్రాలలో అధికారానికి రావడానికి బీజేపీ కుట్రలు చేసిందన్నారు. ఆవుపేరు మీద గోమాం సం పేరుమీద మూక దాడులు విపరీతంగా బీజేపీ పాలనలో పెరిగాయని దానికి అక్కలాక్ నిదర్శనం అన్నారు. బీజేపీ పరిపాలనను ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈడి సీబీఐ ఇన్కమ్ టాక్స్ దాడులు చేయించి అక్రమంగా కేసులు బనాయిం చి జైల్లోకి నెట్టేస్తుందని తెలిపారు. ప్రశ్నించిన మేధావులని గొంతు నొక్కుతూ దబోల్కర్ పన్సారే గౌరీ లంకేష్ మొదలగు వారిని బీజే పీ అనుబంధ సంఘాలు హత్య చేయించాయన్నారు. మహిళల మీద విపరీతంగా అఘాయిత్యాలు హత్యలు పెరిగిపో యాయని తెలిపారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలుగా ఉండాల్సిన లౌకికతత్వం, ఫెడరలిజం మీద విపరీతంగా దాడులు చేస్తుందన్నారు. ఈసారి మళ్లీ బీజేపీకి అధికారం ఇస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం ప్రైవేటు పరం అయ్యాయని అన్నారు.

రైల్వేలు, నౌకాశ్రయాలు, విమానయానాలు బ్యాం కింగ్ రంగం ఒక్కటే మిటి అన్ని రంగాలు బీజేపీ పాలనలో ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. వామపక్షాల పోరాటాల వల్ల వచ్చినటు వంటి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్లో కోతలు విధిస్తూ దాన్ని తొలగించే ప్రయ త్నం చేస్తుందని అన్నారు. జరగబోయే పార్లమెం టరీ ఎన్నికల్లో ప్రజలను అనేక రకాలుగా ఇబ్బంది లు పాలు చేస్తూ విచ్చలవిడిగా పాలన చేస్తున్న టువంటి భారతీయ జనతా పార్టీకి బుద్ధిచెప్పే విధంగా ప్రజలందరూ వామపక్ష లౌకిక శక్తులను గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య మాట్లాడుతూ కులాల, మతాల పేరుతో టి రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనువా దాన్ని తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నటువంటి బీజేపీ ని ఓడించి భారత రాజ్యాంగాన్ని మనువాదుల చేతుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు,ముక్కెర రామస్వామి,భూక్య సమ్మయ్య, ఈసంపల్లి బాబు, కోరబోయిన కుమా రస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నవతెలంగాణ-నర్సంపేట

గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేసిన కూలీలకు బోనస్‌తో పాటు పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ముత్తోజిపేట గ్రామంలో ఉపాధిహామీ పనుల ప్రదేశాన్ని వ్యకాస బృందం సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనులు చేయడానికి పనిముట్లను ఇవ్వడం లేదని బోనస్, పే స్లిప్‌లు ఇవ్వడం లేదని, వారానికోమారు ఖాతాల్లో డబ్బులు జమ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు ఎంత వచ్చింది కూడా చెప్పడం లేదని కూలీలు చెప్పారు. కిందటేడాది చేసిన పనులకు ఇప్పటి వరకు వేతన డబ్బులు చెల్లించలేదని వాపోయారు. ఈసందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. బడ్జెట్‌లో ప్రతియేటా కోతవిధిస్తూ వచ్చిందని జాబ్ కార్డులు ఇవ్వకుండా పనులు మంజూరు చేయకపోవడమే ఇందుకు నిదర్శమన్నారు. కూలీలకు పనిదినాలను కల్పించకుండా కుట్రపూరితమైన చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. పనిదినాలు తగ్గించేలా పనులు కేటాయించి చేతులు దులుకుంటున్నారని తెలిపారు. గ్రామానికి ఒకటి,రెండు గ్రూపులకు మించి పనులు కల్పించిన దాఖలాలు లేవని 50 గ్రూపులకుమించి కూలీలు పనులు దొరక్క ఎదురు చూడాల్సి వస్తుందన్నారు. మార్చి నెల నుంచి వేసవి కాలం మొత్తంగా బోనస్‌తో కలిపి వేతనం చెల్లించాల్సి ఉందన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే కూలీలకు రవాణా చార్జీలతో సహా ఇవ్వాలన్నారు.

పనిప్రదేశంలో చనిపోయిన కూలి కుటుంబానికి తక్షణ సహాయం కింద ఎంపీడీవో రూ.5వేలు, కలెక్టర్ ద్వారా రూ.50వేలు ఇవ్వాలన్నారు. ప్రమాదంలో చనిపోతే రూ.20లక్షలు, సహజ మరణానికి రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కూలీలకు పని కల్పించడానికి చెరువుల పూడికతీత పనులు కేటాయించాల న్నారు. ఉపాధివేతనం రూ.600లు చెల్లించాలని, వారానికోమారు తప్పని సరిగా కూలీలకు కూలి వేతన డబ్బులు చెల్లించాలన్నారు. ఈ సమస్యలను పరిష్కారానికై వ్యకాసచేపట్టనున్న పోరాటాలలో కూలీలు పెద్దసంఖ్యలో పాలుపంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిని గుణపాఠం చెప్పాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు బస్కె మొగిళి, ఎస్‌కే అన్వర్, రాజురెడ్డి, కీసర కోమల, స్వప్న, మంజుల, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- **వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి**

నవతెలంగాణ-రాయపర్తి



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని పెర్కవేడు, రాయపర్తి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులతో మాట్లాడి వారిధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని మ్యాచర్ చూసి త్వరగా కాంటాలు పెట్టాలని సూచించారు. రైతులను నష్టపోకుండా ధాన్యం కొనుగోలు నిర్వహణ కొనసాగించాలని తెలిపారు. రైతులు ధాన్యంలో తాలుశాతం తక్కువగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. వర్షాభావం సూచన ఉన్నందువలన రైతులు అప్రమత్తంగా ఉండాలి అన్నారు. నిర్వాహకులు రైతులకు టార్పాలిన్ కవర్లు ఇవ్వాలని తెలిపారు. రైతులకు నిలువనీడ, త్రాగునీరువంటి సౌకర్యాలనుకల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఓ సంజీవరెడ్డి, డిఎం సంధ్యారాణి, తహశీల్దార్ శ్రీనివాస్, పిఎస్సిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఆర్ఐ చంద్రమోహన్, ఐత మల్లేష్, రాకేష్ తదితరులు ఉన్నారు.

రహదారుల పనులు వెంటనే పూర్తి చేయాలి

- **ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు**

నవతెలంగాణ-ఖానాపురం



బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి మంజూరు చేసిన శాశ్వత బీటీ రోడ్ల నిర్మాణ పనులు ప్రభుత్వం మారడంతో కాంట్రాక్టర్లు మధ్యలో ఆపివేశారని రోడ్లు మంజూరు కాబడి నిధులు అందుబాటులో ఉన్న రోడ్లను వెంటనే పూర్తి చేయాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో నిలిచిపోయిన రోడ్లమీద పూలు చల్లి నిరసనలు తెలిపారు. ప్రభుత్వం స్పందించి వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి కాంట్రాక్టర్లతో నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తిచేపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామనరసయ్య, బుధరా వుపేట మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్, ఎంపీటీసీ షేక్ సుబాన్ బి మౌలాన, క్లస్టర్ ఇంచార్జిలు జాటోత్ సదర్ లాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ యాకుబ్‌పాషా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని వర్ధన్నపేట శాసనసభ్యుడు కె.ఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌నగర్, బాలాజీ నగర్, కారల్ మార్క్స్ నగర్, సాయి గణేష్ కాలనీలకు చెందిన సుమారు 200మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే నాగరాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. నన్ను నమ్మి ఓటు వేసి గెలిపించిన పార్టీ కార్యకర్తల కష్టాలలో తోడుంటానన్నారు విలీన గ్రామాలను వరంగల్‌నగరంతో సమానంగా అభివృద్ధి చేస్తానన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కొత్త పాత అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీఅభ్యర్థి కడియం కావ్య గెలుపేలక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పురాణం రవి, షేక్ జావేద్, పైసా మహేష్, ఈర్ల రాజేందర్, అర్మూర్ కుమార్, ఓర్సు అంజయ్య, కస్తూరి భరత్, పిట్ట సుధీర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో లింగస్వామి, కుమార్, కరుణాకర్, ల్యాగాల బిక్షపతి, సంగెపు రవి కుమార్, పల్లెపాటి రమేష్ రెడ్డి, కలకోట వినోద్, ఇనుముల బాబు, రవీందర్, బాబయ్య, గురుమూర్తి, పరమేష్, సుశీల, బాగ్యకల్పన, లలిత, తదితరులు ఉన్నారు.

అప్పల్‌రావుపేటలో ఇంట్లో చోరీ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం అప్పల్‌రావుపేటకు చెందిన తిప్పని ప్రమీల ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బంగారం, నగదును అపహరించుకుపోయినట్లు నెక్కొండ ఎస్సై ఎం.మహేందర్ తెలిపారు. ఈ చోరీ ఘటనపై నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, సిఐ చంద్రమోహన్, ఎస్ఐ మహేందర్ తో కలిసి శుక్రవారం విచారణ చేపట్టారు. సంఘటన స్థలంలో జరిగిన చోరీ ఘటనపై ఏసిపి పలు సమాచారం, వివరాలు సేకరించారు. బాధిత కుటుంబ సభ్యులు ఉదయం ఉపాధిహామీ పనులకు వెళ్లగా గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి చొరబడి సుమారుగా 6 తులాల బంగారు ఆభరణాలు, రూ.60,200లు నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితులు ఫిర్యాదు లో పేర్కొన్నారన్నారు. కూలి పనికి పోయి వచ్చిన బాధితులు ఇంటి వెనక తలుపు తెరిచి ఉండడంతో అనుమానంతో బీరువాలో తనిఖీ తెరిచి చూడగా బంగారం నగలు, నగదు కనిపించకపో వడం తో పోలీస్ స్టేషన్లో ఆశ్రయించి ఫిర్యాదు చేసిన ట్లు ఎస్సై చెప్పారు.


ఎస్సార్ నగర్‌లో బొడ్రాయి వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎస్సార్ నగర్‌లో గత జరుగుతున్న బొడ్రాయి మహోత్సవ వేడుక లు నేటితో ముగియనున్నాయి నూతనంగా అభయాంజ నేయ స్వామి దేవాలయ ప్రతిష్టాపన, బొడ్రా యి ప్రతిష్టాపన కార్యక్ర మాన్ని శ్రీ త్రిదండి శ్రీనివాస ప్రతాదార్ నారాయణ రామ నుజ జీయర్‌స్వామి, నిత్యా నిర్మలానంద యాత్ర యోగీశ్వర స్వామి సిద్ధాంతి, శ్రీ మన్ రాచర్లరాజుశాస్త్రిల ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. నేడు శనివారం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు దేవాలయ, బొడ్రాయి కమిటీల ప్రతినిధులు తెలిపారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సుధీర్‌కుమార్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లాలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సుధీర్‌కుమార్ ఎల్కతుర్తి జెడ్పీటీసీగా గెలిచి హన్మకొం డ జెడ్పీచైర్మన్‌గా కొనసాగుతున్నారు. 2001 నుండి తె లంగాణ ఉద్యమకారుడిగా, పార్టీకి విధేయుడుగా, మా జీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు, మాజీ ఎమ్మెల్యే ఓడీతేల సతీష్‌కుమార్‌కు శిష్యుడుగా పేరుపొంది బీఆర్ఎస్‌లో కలిసిపనిచేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా, ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదిం చారు.

ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహా సూచనలమేరకు, అధినేత కేసీఆర్ సుధీర్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి ప్రకటించారు. ఆయన ఎంపిక పట్ల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, సొసైటీ చై ర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగడ నగేష్, సీనియర్ నాయకులు అల్లకొండ రాజు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

సమాజంలో ఉపాధ్యాయవృత్తి పవిత్రమైనది : డీఈవో డాక్టర్ అబ్దుల్ హై

నవతెలంగాణ-హన్మకొండ

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని హనుమకొండ డీఈవో డాక్టర్ అబ్దుల్‌హై అన్నారు. శుక్రవారం కాజీపేట ఫాతిమానగర్‌లోని పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ క్యాంపులో తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం టీఎంఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఈ సంవత్సరం పదవీవిరమణ కాబోతున్న ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ దున్నాల చలపతిరావు, జిల్లాలోని మూడు మండలాలకు ఎంఈఓగా పనిచేస్తున్న ఎర్రం రామ్‌కిషన్‌రాజు, గణిత శాస్త్రం అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్ పట్టాభిల పదవీ విరమణ సన్మాన ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో హాజరై ముందుగా పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో అతి గౌరవమైన పవిత్రమైన వృత్తి కేవలం ఉపాధ్యాయ వృత్తి అని ఎందరో విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలబెట్టే ఏకైక



మార్గదర్శకులు ఉపాధ్యాయుని అన్నారు. పదవీ విరమణ పొందినంత మాత్రాన అధైర్యపడకూడదని సమాజంలో మీ విలువైన సమయాన్ని అక్షరాస్యత పెంచే విధంగా కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు తౌటం భాస్కర్, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి మహేష్, రాష్ట్ర బాధ్యులు కందగట్ల సురేశ్, దేవునూరి ఆనంద్, కంది శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా తెలంగాణ గణిత ఫోరమ్ బాధ్యులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-శాయంపేట

డబ్బుల విషయంలో గొడవపడి హత్యాయత్నం చేసిన ఘటనలో ఎర్రం రవిని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన ఎర్రం రవికి అదేగ్రామానికి చెందిన బానోతు దేవేందర్ రూ.1500 లు బాకీ ఉన్నాడు. డబ్బుల విషయంలో ఈనెల 8న రవి దేవేందర్‌తో గొడవపడి డబ్బులు ఇవ్వకుంటే చంపుతానని బెదిరించాడు. ఈ క్రమంలో అదే రోజు రాత్రి దేవేందర్ కిరాణంషాప్‌కు పోయినది గమనించి రవిచాకుతో దాడి చేయగా దేవేందర్ ఎడమచేయికి గాయమైంది. బాధితుడు దేవేందర్ ఫిర్యాదు మేరకు రవిపై కేసు నమోదు చేసి శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

మహిళలు ఆర్థిక స్వయంసమృద్ధి సాధించాలి

- ఫలణి సేవాదళ్ ఫౌండేషన్ అధ్యక్షుడు బోడ్ల రవీంద్రనాథ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



మహిళలు ఉపాధిరంగంలో ఉన్నతంగా రాణించి ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించాలని ఫలణి సేవాదళ్ ఫౌండేషన్ అధ్యక్షుడు బోడ్ల రవీంద్రనాథ్ అన్నారు. వరంగల్ పట్టణంలోని పళణి సేవాదళ్ ఫౌండేషన్ సభ్యుడు పుల్లూరు మధు ఆరుగురు బీద మహిళలకు కుట్టుమిషన్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుట్టు మిషన్‌ల పంపిణీ వలన మహిళలు స్వయం సమద్ధిని సాధించవచ్చన్నారు. గత ఆరేళ్లుగా ఫలణి సేవాదళ్ ఆధ్వర్యంలో బాటసారులకు ప్రతి అమావాస్యరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఎండలు విపరీతంగా ఉండడంతో సభ్యులు అందరూ కలిసి చలివేంద్రం ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళను మోసం చేసి బెదిరించిన వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-హన్మకొండ



పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఐదు రోజుల క్రితం శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన మహిళ హనుమకొండ పోలీస్ స్టేషన్లో కిరణ్ కుమార్ అనే వ్యక్తి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నానని పెళ్లి చేసుకుంటానని నమ్మించి తన ఇల్లు కూడ రిజిస్ట్రేషన్ చేపిస్తానని తనని మాయమాటలు చెప్పి ఆ మహిళ దగ్గర ఉన్న బంగారు చైను, ఉంగరం ,బంగారు గోపితాడు తీసుకొని పెళ్లి చేసుకోకుండా తిరుగుతూ పెండ్లి చేసుకోమని అడిగితే నిన్ను మీ పిల్లలను చంపుతానని బెదిరించి ఒక లక్ష రూపాయలు ఫోన్ పే ద్వారా కూడా తీసుకున్నాడని ఇంకా డబ్బులు కావాలని బెదిరించడంతో శుక్రవారం ఆమె హన్మకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు దర్యాప్తు చేసి ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో హన్మకొండ బస్టాండ్ వద్ద నేరస్తుడు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం చీరలవంచ గ్రామానికి చెందిన మామిడి వెంకటేష్ అలియాస్ కిరణ్ కుమార్(30) ను ఆధీనంలోకి తీసుకుందామని తెలిపారు. నిందితున వద్ద 10 గ్రాముల బంగారు గోపి తాడు, అతని నకిలీ పోలీస్ డిపార్ట్మెంట్ ఐడి కార్డు మరికొన్ని డిపార్ట్మెంట్ ఫోటోలు స్వాధీనం చేసుకున్నమని తెలిపారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-హన్మకొండ



రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీట్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు సీఐ సతీష్ కుమార్ తెలిపారు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని దాదాపు 15 మంది రౌడీ షీటర్‌లకు కౌన్సిలింగ్ ఇచ్చామని ఎన్నికలు అయ్యేంతవరకు రోజు పోలీస్ స్టేషన్లో హాజరు కావాలని ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

నవతెలంగాణ-శాయంపేట



విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడిని తట్టుకోవడానికి యోగా, ధ్యానం చేయడమే కాకుండా, ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పరీక్షల ఒత్తిడిని తట్టుకోవడానికి శుక్రవారం మానసిక ఆరోగ్య అవగాహనపై కౌన్సిలింగ్ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపల్ సుభాషిని దేవి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా డాక్టర్ ప్రహసిత్ పాల్గొని కౌన్సిలింగ్ ఇచ్చారు. విద్యార్థులు పరీక్షలకు భయపడకుండా పరీక్షా ఒత్తిడిని ఎలా అధిగమించాలో వివరించారు. పాజిటివ్ థింకింగ్ తో ముందుకు సాగాలని, ప్రతి రోజు ఉదయం సుమారు గంటసేపు యోగ, ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆశావర్కర్ ప్రేమలత, ఉపాధ్యాయులు శ్రీజ, త్రివేణి, శ్రీలత, స్వప్నలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిరోధించాలి

నవతెలంగాణ-శాయంపేట

బాల్య వివాహాలను నిరోధించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత రెడ్డి అన్నారు. మండలంలోని గోవిందాపూర్ గ్రామ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మాధవి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ సునీత పాల్గొని మాట్లాడారు. లింగ వివక్షత, గుడు టచ్, బ్యాడ్ టచ్ గురించి కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంజుల, మహిళా సాధికారిక కేంద్రం అధికారి మానసలు పాల్గొన్నారు.

ముళ్లపొదల తొలగింపు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రం నుండి కొత్తగట్టు సింగారం వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ చెట్లు పెరిగి రోడ్డును కమ్మేస్తున్నాయి. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. శాయంపేట సర్కిల్ సిఐ రంజిత్‌రావు, ఎస్సై ప్రమోద్‌కుమార్ జెసిబితో శుక్రవారం రోడ్డుకిరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను, ముళ్ళ పొదలను తొలగించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. రోడ్డును కమ్మేస్తున్న చెట్లను తొలగించి, ప్రమాదాలనివారణకు చర్యలుచేపట్టిన పోలీస్ అధికారులకు వాహనదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఓటమి భయంతో అరూరి దిగజారుడు విమర్శలు

- అవినీతి నిరూపిస్తే పోటీ నుంచి తప్పుకుంటాం
- మందకృష్ణ మాదిగను ఎవరు నమ్మే పరిస్థితి లేదు
- ప్రజల మధ్య కుల, మతాల చిచ్చుపెట్టే కుట్ర
- కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఓటమి భయంతో బీజేపీ నాయకుడు ఆరూరి రమేష్ ప్రస్టేషన్లో తనపై, తన కుమార్తె కడియం కావ్యపై రకరకాల విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ నేత, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా స్పందించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ ఓటమిభయమని తెలిసి రకరకాలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హనుమకొండ కాంగ్రెస్‌భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కడియం శ్రీహరి తన కుమార్తె వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కావ్యతో కలిసి మాట్లాడారు. వరం గల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ దిగజారుడు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ మారినందుకు తాను డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని, ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ నేతల నుంచి డబ్బులు తీసుకున్నట్లు ప్రచారం చేస్తున్నారని కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల నుంచి తాను ఒక్క రూపాయి తీసుకున్నట్లు నిరూపిస్తే వరంగల్ ఎంపీ అభ్యర్థిగా తన కుమార్తె కడియం కావ్య పోటీ నుంచి తప్పుకుంటుందని సవాల్ చేశారు.ఆరూరి కూడా బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారని ఆయన మర్చిపోతున్నట్లు కడియం గుర్తు చేశారు. పార్టీ మారిన అరూరి మమ్మల్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. నా జీవితం తెరచిన పుస్తకం మీమాదిరిగా భూకబ్జాలకు అక్రమాలకు పాల్పడలేదని, రియల్ ఎస్టేట్, కోట్ల ఆస్తులు సంపాదించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓఆర్ఆర్ పక్కన భూకబ్జాలు, మండలానికో గెస్ట్ హౌస్‌ల వ్యవహారంచూసి వర్ధన్నపేటలో నిన్ను ఓడించారంటూ ఆరూరి పై తీవ్ర విమర్శలు చేశారు. కబ్జాలు అక్రమాలను చూసి ప్రజలు తిరగబడిన విషయం అప్పుడే మరిచిపోయినట్లుందని ఎద్దేవా చేశారు.

మందకృష్ణ మాదిగను ఎవరు నమ్మే పరిస్థితిలోలేరని మాగురించి విమర్శలు చేయడం మానుకో దళితుల కోసం ముందు వరుసలో కొట్లాడిన వాడిని నీకు తెల్వదా నీ స్వార్థ ప్రయోజనాల గురించి నన్నుఎట్లా పడితే అట్లా మాట్లాడడం నీ విజ్ఞతకే వదిలివేస్తున్నాను అని పేర్కొన్నారు. కులాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టిస్తున్నావు ఎప్పుడూ ఏ పార్టీకి సపోర్ట్ చేస్తావో అర్థం కాదు ఎలక్షన్లలో ప్రజలే తేలుస్తారు గెలుపు ఓటములు అనేది వేచి చూద్దాం అన్నారు.

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ నేను వరంగల్ ఆడబిడ్డను నేను ఇక్కడే చదువుకున్నాను ఇక్కడే ఉద్యోగం కూడా చేశాను నువ్వు అప్పట్లో ఎమ్మెల్యేగా చేసిన వర్ధన్నపేట నియోజకవర్గం హాస్పటల్లో ఐదుసంవత్సరాలుగా పనిచేశాను ఆరూరి రమేష్ నీకు తెల్వదా వ్యక్తిగత విమర్శలు మానుకో ఓట్లు అడగడానికి ప్రజల ముందుకు వెళ్తు ప్రజలే నీకు బుద్ధి చెప్తారు అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలల్లో అంత అవినీతి మాయమైపోయింది వాళ్లు ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదు రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చారు కెసిఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయం బిఆర్ఎస్ పార్టీ అనేది ఎలక్షన్ల తర్వాత భూస్థాపితం, పార్లమెంట్ ఎలక్షన్లో తెలంగాణలో ఎక్కడ కూడా డిపాజిట్ కూడా దక్కదు కడియం కావ్యం 2 లక్షల మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, వరంగల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, పీసీసీ సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, కత్తి వెంకటస్వామి, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ తోట వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు పల్లకొండ సతీష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తోట పవన్, బుచ్చిరెడ్డి, వంశీ, నేహాల్, ప్రణీత్, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నెలలు గడుస్తున్నా పూర్తికాని రోడ్డు నిర్మాణ పనులు

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్నేహ కాలనీ వాసులు



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ప్రారంభించిన బీటీ రోడ్డు పనులు నెలలు గడుస్తున్నా ముందుక సాగక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ నుండి ఉనికిచర్ల వరకు బీటీ రోడ్డు పనులను ప్రారంభించి నెలలు గడుస్తున్నా రోడ్డుపనులు పూర్తికాలేదు. మట్టి, కంకర వేసి కాంట్రాక్టర్ వదిలేయడంతో రోడ్డుపై వస్తున్న వాహనాలతో దుమ్ముధూళితో స్నేహ కాలనీవాసులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. పనులను వేగంగా పూర్తిచేయాల్సిన కాంట్రాక్టర్ అడ్రస్‌లేకుండా పోయినా సంబంధింత అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. వేకువ జామున పనులకు వెళ్ళే ప్రజలకు ఈ రోడ్డు అలసత్వ పనుల విషయంపై ఆ ప్రాంత ప్రజలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి బలవుతున్న ప్రజలు ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా పనులను ప్రారంభించి పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలివేయడం సరికాదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. వెంటనే ఈ పనులను పూర్తి చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు. లేనిపక్షంలో రోడ్డుపై వాహనాలను నిలిపివేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

రోడ్డుపై నడవాలంటే భయమేస్తుంది : కొంకటి అమరేందర్



రోడ్డుపై పరిచిన కంకర రాళ్ల తేలి మొలలు సూదుల వల్లే గుచ్చుకొని తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనం, సైకిల్ పై వెళ్తుండగా వాహన చోదకులు స్కిడ్ అయి కిందపడి ఆసుపత్రులపాలవుతున్నారు. ఇన్ని రోజులైనా ఈ పనులు పూర్తి కాకపోవడం చాలా బాధాకరం.

మాస్కులతో పనులు చేసుకుంటున్నాం : గొర్రె సునిత



షాప్ లో ఉండి అమ్మాలంటే ముక్కుకు మూతికి గుడ్డ కట్టుకొని పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడింది. సమీపంలో క్రషర్లు ఉండడం వల్ల ఎడతెరిపి లేకుండా ఈ రోడ్డుపై లారీలు ట్రాక్టర్లు రావడంతో వాటి వెనుక లేస్తున్న మట్టికి దుమ్ము ధూళికి ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుంది. ఈ దుమ్ము ధూళితో సర్ది జరాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. కాంట్రాక్టర్లు అధికారుల నిర్లక్ష్యంతో మా ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.

అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఏప్రిల్ 14న భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. కేయూలో మచ్చ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాకతీయ యూనివర్సిటీలో ఈనెల 14న సాయంత్రం నిర్వహించే భారీ ర్యాలీ కార్యక్రమానికి విద్యార్థుల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ కెయు వర్కింగ్ ప్రెసిడెంట్ ధార సురేష్, దూడపాక నరేందర్, వివేక్, అరిస్టాటిల్, రత్నాకర్ కిరణ్, వెంకటేష్ సాయి, సురేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీకి ఎన్నికైన కేయూ ఉద్యోగులు

నవతెలంగాణ-హనుమకొండ



తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్స్ జాక్ పేరుతో నూతనంగా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసుకు న్నామని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శుక్రవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శుక్రవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీలో సమావేశం నిర్వహించుకున్నామని, ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక సంఘం ఉంటేనె తెలంగాణలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఏకాభిప్రాయం రావడంతో అన్ని విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ పై కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. కేయూ నుండి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శిగా రాయికంటి సురేష్ కుమార్,ఉపాధ్యక్షులుగా నాగుల శివప్రసాద్,డాక్టర్ శాగంటి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా సంగాల రాజమౌళి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గా కొడవటి గంటి దయాకర్, డాక్టర్ సుదయ్యలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం కరిమిళ్ళ సోమక్క-సంపత్‌రావు పెద్ద కుమారుడు ప్రసాద్ రావు-ధనలక్ష్మి,చిన్నకుమారుడు రాజు రావు-మానసలు విరాళం రూ.1,00,116లు ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-వేలేరు





వేలేరు మండల కేంద్రంలో ముదిరాజ్‌ల అత్యంత సుందరంగా, నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వేద పండి తులు మంత్రోశ్చరణలతో శుక్రవారం ప్రారంభించారు. మొదటగా పూజారులు పెద్దమ్మతల్లి మాలలను ధరించిన ముదిరాజ్ పెద్దలు, ప్రజలు, దంప తులతో వేద పండితులు గణ పతి పూజా కార్యక్రమంతో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కా ర్య క్ర మం ప్రా రం భి ం వ శో వం నిర్వహించారు. వేద పండితులు వి గ్రహ ప్రతిష్ట సంకల్పం నిర్వహించారు. సాయంత్రం అంగరంగ వైభవంగా అ మ్మవారి శోభాయాత్ర జరిగింది.

ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ కమిటి, ముదిరాజ్ లు మాట్లాడుతూ వేలేరులో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో ఈనెల 12, 13,14 శుక్ర, శని, ఆదివారం పూజలు నిర్వహించి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరులో ఆం జనేయస్వా మి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల పూజలు చేసి జలాభిషేకం తో ప్రారంభించారు. వేద పండితులు విగ్రహ ప్రతిష్ట సంకల్పం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడు తూ వేలే రు గ్రామంలో ఈనెల 12,13,14 తేదీల్లో పూజలు నిర్వహించి ఆంజనే య స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని 14 ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గౌరిశెట్టి వెంకటేశ్వర్లు, కార్యదర్శి దండరామిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆలయ కమిటీ సంయుక్త కార్యదర్శి కాయిత మాధవరెడ్డి, సభ్యులు పిన్నింటి తిరుపతిరెడ్డి, కోడూరి భూలక్ష్మి-కరుణాకర్ గ్రామంలోని రుద్ర రామేశ్వరాలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు గాయాలు

నవతెలంగాణ-హన్మకొండ



హనుమకొండ బస్టాండ్ లో శుక్రవారం విషాదం చోటు చేసుకుంది. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక చెందిన మహిళ హనుమకొండ బస్టాండ్ ప్రాంగణంలో ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు టైర్ల కింద పడి రెండుకాళ్లు విరిగిపోయాయి. వత్తిరీత్యా ముదిరాజు కులానికి చెందిన కావాటి రాజక్క (48) రోజు చేపలు అమ్ముకుని జీవించేది. శుక్రవారం ఉదయం చేపలు అమ్ముకొని తన స్వగ్రామానికి వెళ్లే తొందరలో బస్సు ఎక్కబోతుండగా ప్రమాదవశాత్తు బస్సు కిందపడి రెండు కాళ్ళు విరిగిపోయాయి. గమనించిన చుట్టుపక్కన ప్రయాణికులు ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు.

15న పరకాలలో ఎమ్మార్పీఎస్ సమావేశం

నవతెలంగాణ-హన్మకొండ

ఈనెల 15న పరకాలలో జరుగు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల వరంగల్ పార్లమెంట్ సాయి సమావేశాన్ని విజయవంతం చేయా లని ఎంఎస్పి జాతీయ నాయకులు మందకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం హంటర్ రోడ్ వేద కన్వెన్షన్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మంద కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ మాదిగలను రాజకీయంగా అణిచివేస్తుందని అలాంటి కాంగ్రెస్‌ను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలంతా ఏకమై ఓడించాలన్నారు. అలాగే మొదట మాదిగల కు టికెట్ ఇవ్వకుండా మోసం చేసిన టిఆర్ఎస్ పార్టీని మాదిగలు ఎవరు నమ్మవద్దని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ హాజరై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారని తెలిపారు. కావున ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుండి మాదిగలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంఎస్పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న కాపు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, మంద రాజు మాదిగ, బండారు సురేందర్ మాదిగ, ఏకు శంకర్ మాదిగ, చేతల్ల రమేష్ మాదిగ, చేతల్ల శివ మాదిగ, గంగారపు శ్రీనివాస్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ, బొడ్డు శాంతిసాగర్ మాదిగలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-దామెర

మండలంలో నేడు రెండవ శనివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు దామెర సబ్‌స్టేషన్లో నెలవారి మరమ్మతు లు చేయబడును. ఈ నేపథ్యంలో దామెర సబ్‌స్టేషన్ పరిధిలో గల దామెర, వెంకటాపూర్, సింగరాజుపల్లి, లాదెళ్ల, దమ్మన్నపేట్ ,ఒగ్లాపూర్, ముత్యాలపల్లి తక్కలపాడు గ్రామాలకు విద్యుత్ అంతరాయము జరుగును. గృహ, వాణిజ్య,పారిశ్రామిక వినియో గదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించగల రని విద్యుత్ ఏఈ గుర్రం రమేష్ తెలిపారు.

దాడి చేసిన మహిళపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

పరకాల మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికురాలు చుక్క కమలపై దాడి చేసిన మహిళపై కఠిన చర్యలు తీసుకోవాలని జిపి కార్మికుల సంఘం మండల ఉపాధ్యక్షులు అక్కినపల్లి యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికురాలు చుక్క కమలపై దాడిని నిరసిస్తూ శుక్రవారం జిపి కార్యాలయం ముందు మల్టీపర్పస్ సిబ్బంది విధులు బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనతెలిపారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ కమలకు న్యాయం చేయాలని, దాడి చేసిన పల్లెబోయిన శశి మహిళపై కఠిన చర్య తీసుకోవడమే కాకుండా, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బాసాని రమేష్, విమల, లక్ష్మీ, సరోజన, సంతోషి, పుష్ప, గీత, ఎలీషా పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవాసంఘం జిల్లా అధ్యక్షునిగా శరత్‌బాబు

నవతెలంగణ-వరంగల్



తెలంగణా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య వరంగల్ జిల్లా అధ్యక్షునిగా చెప్పెల శరత్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపెల్లి జగన్ మోహన్ శర్మ తెలిపారు.వరంగల్ జిల్లా కీర్తినగర్ స్థానిక వేదవ్యాస విద్యాలయంలో శుక్రవారం ఎన్నిక నిర్వ హించారు.ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని ఏ ఒక్క బ్రాహ్మణుడికి ఎలాంటి ఆపద వచ్చినా తమ వంతు సాయం చేస్తామని,పేద బ్రాహ్మణులకు సంఘం ఎల్లవేళలా వెన్నంటి ఉంటుందన్నారు.

ధాన్యం నాణ్యతా ప్రమాణాలపై అవగాహన

నవతెలంగాణ-లింగాలఘనపురం



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధ్యానం కొనుగోలు కేంద్రంలో ధ్యానం అమ్మేందుకు వచ్చే రైతులకు ధ్యానం నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. వరి కొనుగోలు కేంద్రాలకు సంబంధించి రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చే ముందు ధాన్యంలో ఉండాల్సిన ప్రమాణానాల గురించి రైతులకు ఏఈవో స్పందన, పీఏసీఎస్ సీఈవో కొత్తపల్లిలో ఏఈవో శ్రీనివాస్, నెల్లుట్లలో ఏఈవో అపూర్వ, కల్లెంలో ఏఈవో సౌజన్య, సీఈవో మల్లేశం రైతులకు అవగాహన కల్పించారు. వరి ధాన్యం ఏ గ్రేడ్‌కు కనీస మద్దతు ధర రూ 2203, బీ గ్రేడ్‌కు రూపాయలు కాగా ,సి గ్రేడ్ 2183 రూపాయలు ఉన్నది. రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా వరి కొనుగోలు కేంద్రాలకు తెచ్చి, కనీస మద్దతు ధర పొందాలని తెలిపారు. కార్యక్రమంలో రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

హనుమాన్ భక్తులకు మహాన్నదానం

నవతెలంగాణ-రఘునాథపల్లి



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్-స్వప్న దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్‌స్వామి భక్తులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయడంతో పాటు గ్రామంలోని హనుమాన్ విగ్రహాలకు చందనం వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ భక్తులు మాల వేసుకోవడంతో పాటు హనుమాన్ జయంతి వరకు దీక్షలో ఉండడం చాలా పుణ్యకార్యమన్నారు. కార్యక్రమంలో స్వాములు కొన్నె సతీష్ కుమార్, కందుల అనిల్ కుమార్, మరాటి శ్రీశైలం, కోళ్ల సందీప్ గౌడ్, కోళ్ల సూర్య తేజ గౌడ్, నోముల మహేందర్, ద్యావరా మహేష్, పేర్ని అనిల్, అడ్డురి అనిల్, నితిన్, నాగరాజు, నాగరాజు కె, రాజు వివిధ గ్రామాల స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



'కడియం శ్రీహరికి తగిన గుణపాఠం చెప్పాలి'

నవతెలంగాణ-జఫర్‌గడ్

పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కడియం కావ్యలకు తగిన గుణపాఠం చెప్పాలని నర్మెట జెడ్పీటీసీ మాలోతు శ్రీనివాస్‌నాయక్, నర్మెట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రామిని శివరాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్లమెంట్ ఆత్మీయ సమావేశం ఆ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాటికాయల వరుణ్ ఆధ్వర్యంలో తమ్మడపల్లి జి, ఓబులాపూర్, ముగ్ధుమ్‌తండా, శంకర్ తండా, రేగడితండా టీఆర్ఎస్ కార్యకర్తలతో పార్లమెంట్ ఎన్నికల కార్యాచరణపై సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నర్మెట జెడ్పీటీసీ మాలోతు శ్రీనివాస్‌నాయక్, నర్మెట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రామిని శివరాజ్, నర్మెట మండల ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, నాయకులు అరిగేల శ్రీరామ్ ,హరికష్ణ మరియు గ్రామ ముఖ్య కార్యకర్తలు పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో శ్రీహరికి తగిన గుణపాఠం చెప్పి తెలంగాణ జెండాను మాదిగల అస్తిత్వాన్ని కాపాడడం కోసం టీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని తీర్మానించారు.



కార్యకర్తలు అధైర్య పడొద్దు

ఎంపీపీ ఫోరం జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

బీఆర్ఎస్ నాయకులు స్వార్థం కోసం పార్టీలు మారారే తప్ప గ్రామాల్లో కార్యకర్తలు పార్టీని వీడలేదని అధైర్య పడొద్దని బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పార్లమెంటరీ సన్నహాక సమావేశంలో భాగంగా నెల్లుట్ల, కుందారం, కిష్టగూడెం, చీటూరు, నేలపోగుల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివద్ధి చెందిందని, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచి కాంగ్రెస్, బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. క్లస్టర్ ఇన్చార్జిలు, గ్రామ ముఖ్య నాయకులు భాగ్యలక్ష్మి, లక్ష్మయ్య, సుదీర్, విజయ, రామచంద్రయ్య, లింగమూర్తి,గణేష్, సంపత్, వెంకటమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రానికి చెందిన జిల్లా హరి కిషన్, శ్రీనివాస్ తండ్రి నారాయణ జ్ఞాపకార్థంగా ప్రజలకు, సంతకు వచ్చే రైతులకు వేసవిలో దాహం తీర్చడానికి చలివేంద్రాన్ని చౌరస్తాలో ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ స్థానిక ఎంపీటీసీలు నల్లగోని పుష్ప బాలచందర్, అల్వాల రాధాఎల్లయ్యలతో కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయమన్నారు. ఈ చలివేంద్రం మండల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందనితెలిపారు.కార్యక్రమంలో మోహన్ రెడ్డి, శ్రీను, దాచేపల్లి రాజయ్య, దాచెపల్లి అశోక్, ఎద్దు నాగయ్య, రాజు, గాల్‌రెడ్డి పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని రామచంద్రగూడెం గ్రామానికి చెందిన కుమ్మరికుంట్ల నర్సయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆ కుటుంబానికి మాజీ సర్పంచ్ నాయిని వాణి సురేందర్‌రెడ్డి శుక్రవారం 50కేజీల బియ్యం, ఆర్థికసాయం అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కొత్త బుచ్చిరెడ్డి రూ.1000 నగదు ఇచ్చి ఆ కుటుంబానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

చల్లబడ్డ వాతావరణం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

వేసవి కాలం ప్రారంభమైన రెండు నెలలుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో సతమతమైన ప్రజలకు వాతావరణం చల్లబడడంతో ఊరట లభించింది. 30డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రత ఉదయం పూట అయితే వర్షాకాలం వచ్చిందా అన్నంతగా ఆకాశం మేఘావతమై వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఎండలకు తట్టుకోలేక ఉదయం పూట మాత్రమే జనం ప్రయాణాలు చేసేవారు. వరికోతల సమయం కనుక వర్షాలు కురిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందముంది.

నిబంధనలు సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



నీళ్ల లేక వరి పంటలు ఎండిపోగా పండిన ప్రతి ధాన్యం గింజను నిబంధనలు సడలించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. శుక్రవారం సీపీఐ(ఎం) బృందం జిల్లా కేంద్రంలోని జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించి జనగాం వ్యవసాయ మార్కెట్లో కొనుగోలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను సిపిఎం బందం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రైతులు కోట్ల రూపాయలు అధిక వడ్డీలకు తెచ్చి వరి పంట వేయగా భూగర్భ జలాలు తగ్గి జిల్లాలో 40 శాతం వరకు పరిపంట ఎండిపోయిందన్నారు. దీనికి తోడు రైతులకు పండిన కొద్దిపాటి ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు జరగపోవడంతో రైతులు నష్టపోతారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులో పంపిస్తేతేమ పేరుతో తాలు పేరుతో కొంతమంది రైస్ మిల్లర్స్ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించి ట్రాన్స్‌పోర్ట్, గోనె సంచుల ఇబ్బందులు రాకుండా జిల్లా అధికార యంత్రం ముందు చూపుతో చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి రైతు ధాన్యం కొనుగోలు చేయాలని, అదేవిధంగా డబ్బులు సకాలంలో రైతుల ఖాతాలో జమ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. జనగాం మార్కెట్లో గతరెండు రోజుల క్రితం జరిగిన ఘటన వలన శుక్రవారం జనగామ మార్కెట్లో వ్యాపారస్తులు కొనుగోలు చేయడం లేదన్నారు. దీని వలన మొక్కజొన్నలు చింతపండు తెచ్చిన రైతులు అమ్ముకో లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా అధికారులు వ్యాపారస్తులతో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా రైతులు నష్టపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, సింగార రమేష్, బూడిద గోపి, పుత్కనూరి ఉపేందర్, మంగబీరయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి

సీపీఎం జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

నవతెలంగాణ-జనగామ

త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజా సమస్యలపై గలమెత్తగలిగే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారె రమేష్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జనగామ మండలంలోని యశ్వంతపూర్ చిటకోడూర్, చౌడారం తదితర గ్రామాలలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహి అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న చరిత్ర సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిగా ఉందన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు చేపట్టారు అన్నారు. పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక సిపిఎం పార్టీ అభ్యర్థి అని అన్నారు. గత అనేక బిజెపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపిస్తే ఈ ప్రాంత అభివద్ధి ఏం జరగలేదన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్న జహంగీర్ సుత్తి కోడల నక్షత్రం గుర్తుపైన రాజకీయాలకతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ సభ్యులు పోతకనూరి ఉపేందర్, మండల కమిటీ సభ్యుడు బొట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.



బచ్చన్నపేట : నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే గొంతుగా నిలుస్తున్న భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ కోరారు. శుక్రవారం ఎండీ జహంగీర్ గెలుపును కోరుతూ మండలంలోని గోపాల్‌నగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుంచు విజేందర్ హాజరై మాట్లాడుతూ జహంగీర్ 35ఏండ్లుగాకమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్, మండల నాయకులు పర్వతం, నరసింహులు, కంత్రి ఐలయ్య, ఉమా కవిత తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి

జనగామ మార్కెట్లో కలియ తిరిగిన కలెక్టర్

మధ్యదళారులను రైతులు నమ్మొద్దు

మద్దతు ధరకు ధాన్యం అమ్ముకోవాలని సూచన

నవతెలంగాణ-జనగామ



వానకాలం ధాన్యం కొనుగోళ్లపై జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దష్టి కేంద్రీకరించింది. మద్దతు ధరకు తక్కువగా వ్యాపారస్తులు రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్నారని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవారం జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు వచ్చారు. అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి డిఆర్డీఓ అధికారులతో కలిసి వ్యవసాయ మార్కెట్ యార్డును కలియతిరిగి రైతులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యం అమ్ముకోవడానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మార్కెట్ సెక్రటరీకి, జిల్లా మార్కెటింగ్ అధికారితో పాటు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ధాన్యం అమ్ముకునేందుకు వచ్చే రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు రైతులు తమ పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. మధ్య దళారుల మాటలకు మోసపోవద్దన్నారు.

రైతుల వద్ద నుండి దాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 196 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్యలు వచ్చినా రైతులు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలిగించేలా వ్యాపారస్తులు కానీ అధికారులు కానీ ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనల వేరకు రైతుల వద్ద మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారు. ఆరుగాలం కష్టపడ్డ రైతులు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. అనంతరం జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ యాడ్ సెక్రెటరీ భాస్కర్, మార్కెట్ యార్డ్ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

జిల్లాలోని జనగామ మండలం, పెంబర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలను శుక్రవారం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నేరుగా రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువ మహిళా రైతు యషబోయిన భారతి స్పందిస్తూ ... తమకు నాలుగున్నర ఎకరాల పొలం ఉందని పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఈనెల 9వ తారీఖున ధాన్యం కొనుగోలు కేంద్రానికి తేగా తేమశాతం 35 ఉందని, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఆరబెట్టుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈనెల 10వ తేదీన తేమ శాతం 25కు రాగా నేడు 13 శాతానికి తేమశాతం ఉండడంతో ధాన్యాన్ని విక్రయానికి సిద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో త్రాగునీటి సదుపాయం ఏర్పాటు చేశారని, తమకు ఎటువంటి ఇబ్బందులు లేవని కలెకర్‌కు ఆమె వివరించారు. అనంతరం అక్కడే ఉన్న రైతు వేదికలో రైతులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.



రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

కావాసీ లక్మాను పార్లమెంట్‌కు పంపాలి

మోడీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలి

రాష్ట్రమంత్రి ధనసరి సీతక్క

నవతెలంగాణ- ములుగు

రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని, రాహుల్‌గాంధీకి తోడుగా ఛత్తీస్‌ఘడ్ నుంచి కావాసి లక్మాను పార్లమెంట్ కు పంపాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క పిలుపునిచ్చారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, భూపాలపట్నం మండలం లోని మద్దేడు దమ్మూరు నర్సపల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కావాసి లక్మ ని గెలిపించాలని కోరుతూ శుక్రవారం మంత్రి డాక్టర్ దనసరి సీతక్క ప్రచారం నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి సీతక్క మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ద్వితీయ శ్రేణి పౌరులుగా బతికే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అల్లర్లు, ఘర్షణలు జరిగితే పాలకులు అణచివేసేవారని కానీ పాలకులుగా ఉన్నవారే ఘర్షణలకుకారణమవుతున్నారంటూ మణిపూర్ గుజరాత్ ఘటనల్ని ఉదహరించారు. ఇది దేశ శ్రేయస్సుకు మంచిది కాదని బీజేపీకి దేశ ప్రయోజనాల కంటే.. సొంత ప్రయోజనాలే ముఖ్యమని ఆరోపించారు. బీజేపీ పాలనలో దేశం తిరోగమనం బాట పట్టిందన్నారు.రాహుల్ గాంధీ కావాలనుకుంటే యూపీఏ పదేళ్ల కాలంలోనే ప్రధానమంత్రి అయ్యేవారని, కానీ ఏనాడూ ఆయన పదవిని ప్రేమించలేదని అన్నారు. ప్రజలను ప్రేమించడం, ప్రజలందరిని కలిపి ఉంచడమే ఆయన లక్ష్యమన్నారు. ఈ క్రమంలోనే రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టారని అన్నారు. ఆ తర్వాత మణిపూర్ నుంచి గుజరాత్‌కు రెండో విడత యాత్ర పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఘర్షణలు చోటుచేసుకుంటున్న మణిపూర్‌కు ప్రధాని, కేంద్ర హెూం శాఖ మంత్రి వెళ్లలేదని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కావసి లక్మ ని భారీ మెజార్టీ తో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏలు జిల్లా పరిషత్ చైర్మన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నేడు శ్రీపాదరావు వర్ధంతి సభ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



నేడు(శనివారం) మంథనిలో నిర్వ హించే కాంగ్రెస్ పార్టీ విస్తత స్థాయి సమావేశం, శ్రీపాదరావు వర్ధంతి సభను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య శుక్రవారం ప్రకటనలో కోరారు. మంథని నియోజకవర్గ అభివద్ధి ప్రధాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతి సభను విజయవంతం చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు మహిళ నాయకురాల్లు, యూత్ కాంగ్రెస్, దళిత కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, అన్ని అనుబంధ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహదేవపూర్ : నేడు మంథనిలోని గోదావరిఖని రోడ్డులోని శివకిరణ్ గార్డెన్స్‌లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతి, మంథని నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొంటారని, పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ, పెద్దపల్లి పార్లమెంటు పరిధి ఎమ్మెల్యేలు పాల్గొంటారని అన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పార్లమెంటు ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఖాళీ

కేసీఆర్ కుటుంబ అహంకార పాలన ప్రతిఫలం

స్వయంకతాపరాధమన్న కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్

వచ్చే నెలలో జరిగే పార్లమెంటు ఎన్నికల వరకు భారత రాష్ట్ర సమితిగా పిలుచుకునే బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని, ఇది కేసీఆర్ కుటుంబ అహంకార పాలనకు ప్రతిఫలమని కాంగ్రెస్ నేతలు జోస్యం చెప్పారు. శుక్రవారం స్థానిక ప్రిస్టన్ మైదానంలో భువనగిరి లోక్‌సభ స్థానం పరిధిలో ఉన్న జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ విస్తత స్థాయి సమావేశం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగంగౌడ్, భువనగిరి ఎంపీ అభ్యర్థి సామల కిరణ్‌కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ అడిగే వారే లేరని, ఒకవేళ బలవంతంగా ఇచ్చినా తిరిగి వాపసు చేస్తున్నారని విమర్శించారు. కేసిఆర్ కుటుంబ సభ్యులు రాష్ట్రంలో చేసిన పదేండ్ల అహంకార పూరిత పాలనకు ఇది ప్రతిఫలమని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధినాయకత్వం స్వయంకతాపరాధం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం పథకాలన్నింటినీ అమలు చేస్తున్నామని భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సామల కిరణ్ కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీ గెలుపొందుతాడని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో భూ కబ్జాకోర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి దొంగ ఓట్లతో గెలుపొందారని ఆరోపించారు. ఎన్నికలు ముగిసినప్పటి నుండి ప్రతిరోజూ బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు వెల్లువెత్తుతున్నాయని, పార్లమెంటు ఎన్నికల వరకు బీఆర్ఎస్ దాదాపు ఖాళీ అవుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఓటమి చెందినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తుందన్నారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బూర నర్సయ్యగౌడ్ కులం పేరుతో గ్యారడీ చేస్తున్నారని, గతంలో పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన సమయంలో ఆయన చేసిన అభివద్ధి ఏమీ లేదన్నారు. మూడు దశాబ్దాలుగా ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్‌లలో క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేయగా అధిష్టానం తనకు ఈ అవకాశం ఇచ్చిందని, కోమటిరెడ్డి బ్రదర్స్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేస్తానని ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తాను ప్యారాచూట్ అభ్యర్థిని కాదని, ప్రజాసేవ చేయాలనే ధ్రుడ సంకల్పంతో ఉన్నానని స్పష్టం చేశారు. నీళ్ళు, నిధుల పేరుతో అధికారం చేపట్టిన కేసీఆర్ ఆ విషయాలను మర్చిపోవడంతో ప్రజలు ఉరికించి తరిమికొట్టారన్నారు. కేంద్రంలో బీజేపీ పాలకులు ఎన్నికల బాండ్స్ పేరుతో లూటీ చేశారన్నారు ఆరోపించారు. లోక్సభ ఎన్నికలలో కార్యకర్తలు, నాయకులు కష్టపడితే వారికి వెంటనే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కలుగుతుందన్నారు. బూత్‌ల వారీగా ఓటర్లను కలిసి తన గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.

బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఔట్ అని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా గిల్లా



జాన్‌తానై, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయమని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. పేదలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ప్రగతి భవన్ లో చెంచాగిరి చేస్తూ కేసీఆర్‌కు సోడా కలిపే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో ఏమాత్రం అభివద్ధి సాధ్యం కాదన్నారు. తాను పార్లమెంట్ సభ్యులుగా ఉన్న సమయంలోనే భువనగిరి, ఆలేరు, జనగామ రైల్వే స్టేషన్లు అభివద్ధి చెందాయన్నారు. 2వేల మందికి పైగా సభ్యులు ఉన్న రుద్రమదేవి మాక్స్ సొసైటీకి తాను తన తల్లి పేరు మీద రూ.15 కోట్ల వ్యయంతో మహిళా వద్ధాశ్రమం నిర్మించి ఇచ్చానన్నారు. ఈనెల 21న భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్‌రెడ్డి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేస్తున్నందున కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్‌లు సుధాకర్, సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, జెడ్పిటిసి దీపిక, పీఏసీఎస్ చైర్మెన్ మహేందర్‌రెడ్డి, డాక్టర్ రాజమౌళి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ-చిన్న గూడూరు



అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో బాటసారిల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదం చేస్తాయని ఎస్ఐ ఝాన్సీ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏర్పాటు చేసిన పంచాయతీ అధికారులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో వెటర్నరీ వైద్యాధికారి లక్ష్మి, ఎంపీ ఓ యాకయ్య, ఏపీఎం పాపయ్య ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ- మహబూబాబాద్

పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో 13న శనివారం మరమత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టౌన్ ఏఈ నవ్య తెలిపారు. ఉదయం 7నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా కాదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

బయ్యారం : ఈ నెల 13న బయ్యారం ఫీడర్ మరమ్మత్తులు, చెట్లు తొలగించుట కారణంగా ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు బయ్యారం టౌన్, జగ్గుతండా గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కొత్తపేట సబ్ స్టేషన్ ఎఈ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. **మరిపెడ :** మరిపెడ సబ్ డివిజన్ పరిధిలోని నేడు విద్యుత్ సరఫరాకు రెండు గంటల పాటు అంతరాయం ఏర్పడుతుందని మరిపెడ ఏడిఈ లోకనాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మరిపెడ సబ్ డివిజన్ పరిధిలో మరిపెడ, ఉల్లేపల్లి, ఎల్లంపేట, చిన్నగూడూరు, పెద్ద నాగరం, కౌసల్య దేవిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 8 నుండి 10:30గంటల వరకు విద్యుత్ నిలిచిపోతుందన్నారు.



బహిరంగంగా మద్యం సేవించే వారిపై చర్యలేవి..?

గ్రామాల శివార్లలో మందుబాబుల అడ్డాలు..
అటుగా వెళ్లాలంటే భయపడుతున్న జనాలు..
ఎక్కడ చూసినా మద్యం సీసాలే...
పట్టించుకోని పోలీస్ అధికారులు..

నవతెలంగాణ-చిన్న గూడూరు

మండల కేంద్రంలో మందుబాబుల ఆగడాలకు అడ్డు అదుపూ లేకుండా పోతోంది. దాన్ని నియంత్రించాల్సిన సంబంధిత శాఖలు నిద్ర మత్తులో జోగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటం నిషేధం ఉన్నపటికీ మండల కేంద్రంతో సహా చుట్టు పక్కల గ్రామాల శివార్లలో పగలూ రాత్రి, తేడా లేకుండా మద్యం సేవిస్తూ అటుగా వచ్చే వారికి ఇబ్బందికరంగా మారుతున్నారు. మందు బాబులు ఇటీవలి కాలంలో అనేక ప్రాంతాల్లో మద్యం మత్తులో జరుగుతున్న అఘాయిత్యాలు మనం నిత్యం అనేక వార్తల్లో చూస్తున్నాం వీరిని నియంత్రించకపోతే చిన్న గూడూరు మండలంలో ఇలాంటి సంఘటనలు జరగవు అనటానికి ఖచ్చితమైన ఆధారాలు లేకపోలేదు. మరి సంబంధిత శాఖల అధికారులు ఏం చేస్తున్నారు అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో అనేక మంది రోడ్డు ప్రమాదాల బారిన పడి మరణించిన ఘటనలు మండల కేంద్రంతో పాటు అనేక చోట్ల చూస్తున్నాం. మరి బహిరంగ ప్రదేశాల్లో రాత్రి సమయాల్లో మద్యం సేవించే వారిపై కొరడా జులిపించాల్సిన అధికారులు ఏదైనా ప్రమాదం జరిగాక అక్కడికి వచ్చి చూస్తారా అని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా చిన్న గూడూరు మండల కేంద్రం సహా చుట్టు పక్కల గ్రామాల శివార్లలో రాత్రి సమయాల్లో ఓపెన్ డ్రింకింగ్ జోరుగా సాగుతోంది అనేది జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా మండల కేంద్రంలో బహిరంగంగా మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



మానుకోటకు తాగునీటి ఇబ్బందులు తీర్చాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 36వార్డుల్లో తక్షణమే ప్రజలకు ఇబ్బంది లేకుండా నీరు అందించాలని, మూడు కోట్ల జంక్షన్‌ను అభివద్ధి చేయాలని మహబూబాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డినిను సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి కోరారు. శుక్రవారం చైర్మన్‌ను కలిసి మాట్లాడారు. మహబూబాద్ మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 36వార్డుల్లో ఈ ఎండాకాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రజలందరికీ మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వివిధ వార్డుల్లో కాలనీలో తండాల్లో మంచినీటి సమస్య ఇబ్బందిగా మారిందన్నారు. మంచినీటి సమస్య తలెత్తకుంట మహబూబాబాద్ పట్టణ ప్రజలందరికీ మంచినీరు అందించాలని కోరారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో మూడు కోట్ల సెంటర్‌ను అభివద్ధి చేయాలన్నారు. గతంలో అధికారులు ప్రజాప్రతినిధులు పలుసార్లు మూడు కోట్ల జంక్షన్‌ను అభివద్ధి చేస్తామని పర్యటించి ఇంతవరకు అభివృద్ధి చేయలేదన్నారు. జిల్లా కేంద్రంలో ప్రధాన సెంటర్ అయినా మూడు కోట్ల జంక్షన్‌ను వెంటనే అభివద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న రమేష్ పాల్గొన్నారు.



శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని గడపాలని అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన హెూంగార్డ్ ఆఫీసర్ రామ్ జీని జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఘనంగా సన్మానించారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తూ రాంజీ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పని చేసి పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరఫున ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ హెూంగార్డ్స్ భాస్కర్, ఆర్.ఐ సోములు తదితరులు పాల్గొన్నారు.

సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలో సరైన పత్రాలు లేని 20కి పైగా ద్విచక్ర వాహనాలను శుక్రవారం సీజ్ చేసినట్లు సిఐ బాబురావు తెలిపారు మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామనాథ్ ఆదేశాల మేరకు నెంబర్ లేని, డాక్యుమెంట్స్ లేనటువంటి ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా సరే పత్రాలు లేకుండా వాహనాలు నడిపినా, నెంబర్లు లేకుండా తప్పుడు నెంబర్లు వేసి వాహనాలు నడిపినా వారిపై చీటింగ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మహిళలకు వైద్య పరీక్షలు ఉత్తమాటేనా !

నాణ్యమైన వైద్యం ఉత్త మాటేనా ..
నామమాత్రంగా వైద్య పరీక్షలు
భయాందోళనలో గర్భిణులు
పట్టించుకోని పీహెచ్‌సీ వైద్యాధికారులు

నవతెలంగాణ- దంతాలపల్లి



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉమ్మడి నరసింహులపేట మండలంలో 22గ్రామాలు, దంతాలపల్లి మండలంలో 17 గ్రామాల నుంచి నిత్యం 150 ఓటీల వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వస్తుంటారు, కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు, ఉండవలసి ఉండగా ఒక్కరే ఉండి వైద్యం నిర్వహిస్తున్నారు, ఏడుగురు ఏఎన్ఎంలు, ఇద్దరు హెల్త్ అసిస్టెంట్లు, ఒకరు రక్త పరీక్ష అధికారిలు వైద్యం అందించవలసి ఉండగా సిబ్బంది కొరతతో ఆరోగ్య కేంద్రం లో రోగులకు సరైన వైద్యం అందడం లేదని మండల ప్రజలు కోరుతున్నారు. మండలాల్లోని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మహిళకు వైద్య పరీక్ష నిర్వహించి ఎనిమిది రకాల వ్యాధులను గుర్తించి చికిత్సలు అందించడమే ధ్యేయంగా వైద్యాధికారులు పనిచేయాలని జిల్లా వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు పదేపదే చెబుతున్న ఏమి పట్టనట్లు వ్యవహరిస్తూ మేము ఎప్పుడు చేస్తే అదే వైద్యం, ఇచ్చేవే మందులు అన్న తీరు దంతాలపల్లి మండల కేంద్రంలోని వైద్య అధికారుల తీరు శుక్రవారం ఆలస్యంగా వెలు గులోకి వచ్చింది. మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన నరుకుటి సునీత గర్భం దాల్చిన మహిళ వైద్యం కోసం ఆస్పత్రికి వెళితే ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా వైద్యాధికారి చెకప్పులు, అధికారి సలహా లేకుండానే కింది స్థాయి ఉద్యోగులు నాసిరకం మందులను ఇచ్చి పంపించారు. ఇంటికి వెళ్లి ఆర్ ఎల్ గ్లూకోజ్ బాటిల్ను విప్పి చూడగానే అందులో నలకలు చిన్నచిన్న పురుగులు ఆర్ ఎల్ గ్లూకోజ్ బాటిల్ ఉండడంతో భయాందోళనకి గురవుతున్నారు. మహిళా ఆరోగ్య పథకం ద్వారా మహిళలకు సరైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించాల్సి ఉన్న అందించకపోవడంతో అధికారుల పనితీరుపై మండల ప్రజలు భజందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పై అధికారులు స్పందించి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారితో చెకాపులు నిర్వహించి వైద్యాధికారి సలహా మేరకు నాణ్యమైన మందులు పంపిణీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఈ నెల 5న ఆర్ఎల్ బాటిల్ ఇచ్చాం : మండల వైద్యాధికారి చైతన్య



ఏప్రిల్ 5వ తేదీన బాబు జగ్జీవన్‌రావ్ జయంతి హాలిడే రోజున నరుకటి సునీత బంధువులు వచ్చి ఆర్ ఎల్ బాటిల్ ఇవ్వండి మా ఇంటి వద్ద ఆర్ఎంపీలతో బా టిల్లు ఎక్కించు కుంటామని చెప్పి తీసుకువెళ్లారు. వారం రోజులు దాటిన తర్వాత బాటిల్లో పురుగులు, చెత్త చేరాయని తమపై సునిత కుటుంబ సభ్యులు తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదు.

పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కరువు...

మోడల్ కేంద్రాల్లో కానరాని వసతులు...

నవతెలంగాణ-మరిపెడ



2024 లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినప్పటి నుండి అధికారులు ఎన్నికల పనులలో నిమగ్నమై ఉన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఉన్న వసతుల కల్పనపై అధికారులు పలు విడతలగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించినప్పటికీ, పలు పోలింగ్ కేంద్రాలలో అరకొర వసతులను ఉన్నట్లు నియోజవర్గంలో ఉన్న పలు గ్రామాలు ఓటర్ల నుండి విమర్శలు వస్తున్నాయి. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, తదితర కనీస సౌకర్యాలు విధిగా కల్పించాలని ఎన్నికల కమిషన్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మోడల్ పోలింగ్ కేంద్రాలలో సైతం అరకొర సౌకర్యాలు ఉండడం గమనార్యం, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 286 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అందులో డోర్నకల్-41, కొరవి-56, మరిపెడ-72, నరసింహుల పేట-26, చిన్నగూడూరు-15, దంతాలపల్లి-30, సిరోలు-24 కేంద్రాలు ఉన్నాయి, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో 12 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో కనీస సౌకర్యాలు లేవని ఆయా ప్రాంతాల ఓటర్ల నుండి విమర్శలు వస్తున్నాయి. మరిపెడ మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న 222 పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా ప్రభుత్వం గుర్తించింది. ఈ పోలింగ్ కేంద్రంలో మరుగుదొడ్లకు డోర్లు లేకుండా ఉన్న దశ్యం కనిపించింది. మిగతా పోలింగ్ కేంద్రాలలో సైతం కనీసం మరుగుదొడ్ల లేని పరిస్థితి నెలకొంది. అంతేగాక పర్సన్ విత్ డిసబులిటీ (పి డబ్ల్యూడి) వికలాంగులకు వెస్టిన్ టాయిలెట్ సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అవి ఎక్కడ కూడా కనిపించడం లేదని పలువురు వికలాంగులు తెలిపారు. వయోవద్ధులు, వికలాంగులకు వీల్ చైర్లు అన్ని పోలింగ్ కేంద్రాలకు మంజూరు ఉన్నప్పటికీ కొన్నిటికి మాత్రమే కల్పించినట్లు సమాచారం. చాలా పోలింగ్ కేంద్రాలలో వాటర్ సౌకర్యం ఉన్న పంపింగ్ సిస్టం సక్రమంగా లేక గత ఎన్నికల్లో పోలింగ్ సిబ్బంది ఇక్కట్లకు గురైన పరిస్థితిని అధికారులు అధికమించలేక పోతున్నారు. ఇప్పటికైనా ఎలక్షన్ అధికారులు పూర్తిస్థాయిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మండలంలోని పలువురు ఓటర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కంకర రోడ్లకు గ్రహణం వీడేనా..?

నిధుల లేమితో నిలిచిన పనులు
ఏడాదిగా ముందుకు సాగని వైనం
పట్టించుకోని అధికారులు

నవ తెలంగాణ-తొర్రూరు



కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పట్టింపు లేని తనం వెరసి పట్టణ ప్రజలకు శాపంగా మారింది. డివిజన్ కేంద్రమైన తొరూరు మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో15 కిలోమీటర్ల ఇంటర్నల్ సీసీ రోడ్ల నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచి పోయాయి. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద అప్పటి ప్రభుత్వం రూ.20కోట్ల రూపాయల నిధులతో ప్రొసీడింగ్స్ ఇచ్చింది. ప్రొసీడింగ్స్ ప్రకారం పనులు కేటాయించి కాంట్రాక్టర్‌కు అప్పగించింది. మున్సిపల్ పరిధిలోని సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. సదరు కాంట్రాక్టర్ 15కిలోమీటర్ల సిసి రోడ్డు పరిధిలో 7కిలోమీటర్ల ఇంటర్నల్ సీసీ రోడ్లకు కంకర పోసి వదిలేశారు. మిగిలిన 8 కిలోమీటర్ల రోడ్లు పోయాల్సి ఉంది. ఈ లోగా ప్రభుత్వం మారింది. ఇప్పటి వరకు మళ్లీ ఈ పనులపై ఎలాంటి క్లియరెన్స్ రాలేదు. దీంతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే వదిలేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడిన తర్వాత ప్రారంభం కానీ పనులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అయితే తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో ఈ పనులు ప్రారంభించారు. కాబట్టి ఈ పనులు క్యాన్సల్ కాలేదు. దీనిపై ఎలాంటి క్లియరెన్స్ కూడా రాలేదు. దీంతో పనులు ముందుకు సాగడం లేదు. పలు వీధుల్లో కంకర పోసి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలు, సైకిల్ నడిపే పరిస్థితి లేదు. కనీసం కాలినడకన కూడా కంకర రోడ్లపై నడవలేని పరిస్థితి నెలకొంది. మరో రెండు మాసాల్లో వర్షాకాలం ప్రారంభమైతే పరిస్థితి మరి దారుణంగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రభుత్వం చొరవ చూపి ప్రారంభించిన పనులను పూర్తిచేసి ప్రజలకు సౌకర్యంగా ఉండేట్లు చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

క్లియరెన్స్ రావాలి : రంజిత్ (ఏఈ మున్సిపాలిటీ తొర్రూరు)



గత ప్రభుత్వ హయాంలో 2022-23లో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మున్సిపల్ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 20 కోట్ల రూపాయల నిధులతో ప్రొసీడింగ్స్ వచ్చాయి. కాంట్రాక్టర్ పనులను ప్రారంభించాడు. ప్రభుత్వం మారడంతో తదుపరి ఎలాంటి క్లియరెన్స్‌లు రాలేదు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చర్యలు చేపడతాం.

పనులు పూర్తి చేయాలి : బొల్లం అశోక్ (సీపీఐ(ఎం) జిల్లా నాయకులు



రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న ఇంటర్నల్ సీసీ రోడ్ల పనులను పూర్తి చేయాలి. వర్షాకాలం ప్రారంభం కాకముందే రోడ్డు పనులు పూర్తిచేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలి.

గ్రామాల్లో నమో సంకల్ప యాత్ర

మంగపేట : పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సీతారాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరుతూ శుక్రవారం మండలంలోని తిమ్మంపేట, బుచ్చంపేట, రాజుపేట, బాలన్నగూడెం, చెరుపల్లి తది తర గ్రామాల్లో నమో సంకల్ప యాత్ర ను యువ మోర్చ మండలశాఖ అధ్యక్షుడు గుండు రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ సీతారాంనాయక్ గెలుపే లక్ష్యంగా నమో సంకల్ప యాత్ర చేపట్టినట్టు తెలిపారు. బీజేపీ పార్టీకి తెలంగాణ నుండి 17 స్థానాలకు 17 స్థానాలు మోడీకి బహుమతి ఇవ్వాలని కోరారు.



నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలి

దళిత సంఘాల డిమాండ్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో క్యాషియర్‌గా పని చేస్తున్న ఎస్సీ మాదిగ కులానికి చెందిన మహిళను అదే సెంటర్లో సీఈఓగా పని చేస్తున్న మురళికొద్దిరోజులుగా లైంగికంగా వేధించడంతో ఈ నెల 4వ తేదీన తొర్రూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చేతులు దులుపుకున్నారని, అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారని దళిత సంఘాల నాయకుడు మంగళపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు తొర్రూరు పట్టణంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ప్రజాప్రతినిధి మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు రక్షణ కరువైందనిఆవేదన వ్యక్తం చేశారు. ఒక దళిత మహిళ తనను లైంగికంగా వేధించాడని పోలీస్‌స్టేషన్లో దరఖాస్తు ఇచ్చి పది రోజులు గడిచినా ఇప్పటివరకు దానిపై కఠినమైన చర్యలు తీసుకోకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోలీసు అధికారులు చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏంటని వారు ప్రశ్నించారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల నిందితుడు బయట స్వేచ్ఛగా తిరుగుతున్నాడని వారు ఆరోపించారు. ఇంత జరుగుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు ఈ అంశంపై స్పందించక పోవడం కుల వివక్షకు నిదర్శనమని అన్నారు. దేశంలో రాజ్యాంగబద్ధంగా మహిళలకు కల్పించే రక్షణ కరువైపోవడానికి కుల అహంకారమే కారణమని, దళిత మహిళలకు, దళితులకు రక్షణ అనేది గాలిలో దీపంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తుల పట్ల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడంతో, దళితులు, దళిత సంఘాలు బహిరంగంగా సమావేశాలు నిర్వహించుకునే దౌర్భాగ్య పరిస్థితి తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటుచేసుకుందని వారన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి దళిత మహిళను లైంగికంగా వేధించిన వెలుగు మురళిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని సమక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలో దశల వారి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నకరకంటి కొమురయ్య ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తలారి అశోక్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు రావిశెట్టి వెంకన్న, వడ్లకొండ వెంకట సాయిలు, సంజీవ, దోనక ఐలయ్య, ధర్మారపు నాగన్న, రాయిశెట్టి ఉపేందర్, యాకేందర్ పాల్గొన్నారు.



మహనీయుల జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-బయ్యారం

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగజీవన్‌రావు మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శివనాయక్, రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వీరునాయక్, చాగంటి ప్రభాకర్, లైవ్ అధ్యక్షులు డాక్టర్ రాజకుమార్ జాదవ్, జిల్లా అధ్యక్షులు మాలోత్ భద్రు నాయక్ రాష్ట్ర నాయకులు రంగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, జిల్లా నాయకులు భోజ్యానాయక్, బిచ్చనాయక్, ఏటీఎఫ్ నాయకులు మోకాళ్ల రామచంద్రు పాల్గొన్నారు.



నున్నం కోటయ్యకు ఘన నివాళులు

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన నున్నం నరసింహారావు తండ్రి స్వాతంత్ర్య సమరయోధుడు నున్నం కోటయ్య(94) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ వారి ఇంటికి వెళ్లి కోటయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుమారులు సుందర్‌రావు, నరసింహారావు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గెలుపు కోసం 14న సమావేశం

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు కోసం ఈ నెల 14న మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించే మహబూబాబాద్ పట్టణం 36వార్డుల సమావేశం జయప్రదం చేయాలని అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య కోరారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిని కలిసి సమావేశం నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి 36వార్డుల కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, నాయకులు వార్డు ఇన్చార్జీలు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

శ్రీ నారాయణ హైస్కూల్ త్రీడీ సినిమాల ప్రదర్శన

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్‌లో అంతరిక్షం సముద్ర ప్రపంచం గురించి 3డి సినిమాలను శుక్రవారం ప్రదర్శించారు. ఎల్‌కేజీ నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని ఆధునిక సాంకేతికత గురించి తెలుసుకున్నారు. పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని అందించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు పలువురు యాజమాన్యాన్ని అభినందించారు. తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్ రవి, కరస్పాండెంట్ ఎ భానుచందర్, ప్రిన్సిపాల్ ఎ స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మహాదేవపూర్



మహదేవపూర్ మండలం గ్రావిటీ కెనాల్ వద్ద శుక్రవారం 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కాళేశ్వరం పోలీసులు పట్టుకున్నారు. ఉదయం తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా బొలేరో వాహనంలో రేషన్ బియ్యం తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. బియ్యాన్ని, వాహనం స్వాధీనం చేసుకొని పోలిస్‌స్టేషన్‌కు తరలించారు. చెన్నూరు కు చెందిన రమేష్ ఎల్లక్కపేట రాజిరెడ్డి పై కేసు నమోదు చేసినట్లు కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ పేర్కొన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీజేపీని ఓడిస్తేనే దేశానికి రక్షణ

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసరావు
- వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు

నవతెలంగాణ - భూపాలపల్లి





రాజ్యాంగం రక్షింపబడాలన్నా, ప్రజాస్వామ్యం పరిరక్షించాబడాలన్నా కేంద్రంలో బీజేపీని సాగనంపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లాలోని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భూపాలపల్లి లోని కొమురయ్య భవన్లో కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ జిల్లా సదస్సుకు సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బంధు సాయిలు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒకే దేశం, ఒకే చట్టం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్ష తరహా పాలనకు ప్రయత్నిస్తున్నారని, దేశాన్ని హిందూ దేశంగా మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. నేడు దేశంలో అవినీతి పరులంతా బీజేపీ లోనే ఉన్నారని, విపక్షాల నాయకులను ఈడీ, సీబీఐ, ఐటీ లను ప్రయోగించి లొంగదీసుకుని బీజేపీ లోకి చేర్చుకుని క్లీన్ చీట్ ఇస్తున్నారని అన్నారు. వీటి నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే రామాలయం, సీఏఏ, హిందూత్వం పేరుతో ప్రజలను మభ్యపెటుతున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగాయని, దళిత వ్యతిరేక పార్టీ అయిన బీజేపీకి ఎమ్మార్పీఎస్ మద్దతు ఇవ్వడం సరికాదని అన్నారు. బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే ఉన్న రిజర్వేషన్‌లను ఎత్తివేయడం ఖాయమని, అలాంటి పెత్తందారుల పార్టీకి ఎమ్మార్పీఎస్ మద్దతు తగదని అన్నారు. బీజేపీ ఉమ్మడి వరంగల్ జిల్లాకు గత పదేళ్లలో నిధుల కేటాయింపులో వివక్ష చూపిందని, విభజన హామీలైన బయ్యారం ఉక్కు, కాజీపేట రైల్వే పరిశ్రమలు నెరవేర్చ లేదని, విద్యుత్‌ను కూడా ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసిన బీజేపీని ఈ ఎన్నికలలో ఇంటికి సాగనంపాలని కోరారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జె వెంకటేష్ మాట్లాడుతూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ ప్రజల మౌళిక సమస్యలు పరిష్కరించలేకనే మతోన్మాద ఎజెండా ఎత్తుకున్నదని అన్నారు. గడిచిన పదేళ్లలో బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రశ్నించే శక్తులను నియంతత్వంగా అణిచి వేసిందని అన్నారు. కేంద్రంలో బీజేపీ విధానాలను, రాష్ట్రంలో బీఆర్ఎస్ అనుసరించుకుంటూ వచ్చిందన్నారు. ఇలాంటి బీజేపీ, బీఆర్ఎస్ బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను కూడ గట్టి ముందుకు సాగాలని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, సామాన్యుల ఆదాయం తగ్గి ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల ఆదాయం పెరగడానికి మోదీ విధానాలే కారణమని అన్నారు. మోడీని ఎన్నికలలో ఓడిస్తేనే పేదలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ సదస్సులో ఎంసీపీఐ(యూ) నాయకుడు ఉపేందర్ రెడ్డి, సీపీఐ, సీపీఐ(ఎం), ఎంసీపీఐ, న్యూడెమోక్రసీ, సీపీఐ(ఎంఎల్), లిబరేషన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన స్నేహం ముఖ్యం

మహర్షి కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చి రెడ్డి



నవతెలంగాణ- ములుగు

విలువలతో కూడిన స్నేహం ముఖ్యమని మహర్షి కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి అన్నారు. 2002- 2004లో ఆర్ధి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సీఈసీ విద్యార్థులందరూ 20 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ములుగులోని మహర్షి కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా తుమ్మ పిచ్చిరెడ్డి హాజరై మాట్లాడారు. విద్యతోపాటు సంస్కారంతో కూడిన చదువు చాలా ముఖ్యమని అన్నారు. అనతరం గురువులందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాప కులు టి సుధాకర్, డీ.జాకబ్, రవి శాస్త్రి, మనోహర్, విద్యార్థులు శ్రీనివాస్, రాజు, మమత, జ్యోతి, సంతోష్, రాజు, భవాని,రాము లావణ్య, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

14న పటేల్ యూత్ గర్జన సభ

విజయవంతం చేయాలి

జర్నలిస్ట్ ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు



పిట్టల మధుసూదన్ పటేల్

నవతెలంగాణ - ములుగు

ఈనెల 14 న(ఆదివారం) కరీంనగర్‌లో జరిగే పటేల్ యూత్ గర్జన సభ విజయవంతం చేయాలని మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ శుక్రవారం కోరారు. పటేల్ యూత్ గర్జన సభలో పలు అంశాలపై చర్చ అనంతరం పటేల్ గెజిట్ కోసం గ్రామస్థాయి నుండి, మండలం, డివిజన్, జిల్లా, ప్రెస్ అఫ్ గవర్నమెంట్ వరకు గెజిట్ కోసం కావలసిన, పత్రాలు, వాటి పూర్తి వివరాలు కులం కుశంగా చర్చ ఉంటుందన్నారు. ఇక నుండి ప్రతి మున్నూరు కాపు కులస్తులకు పటేల్ పేరు తప్పనిసరిగా గెజిట్ తీసుకొస్తామని అన్నారు. అలాగే వివిధ గ్రామాల నుండి హైదరాబాద్ వరకు వెళ్లి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వేరు వేరుగా వెయ్యిమందితో కూడిన బాలికల హాస్టల్ వసతి గహం ఏర్పాటుకు తీర్మానం చేస్తారని తెలిపారు. జిల్లా మున్నూరుకాపు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బలరామ్‌నాయక్ గెలుపునకు కృషి

కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జయరామ్‌రెడ్డి

నవతెలంగాణ-మంగపేట

మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరామ్‌నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు నిర్విరామ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరామ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్యగౌడ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా జయరామ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు, మండల, జిల్లా నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని వారి మార్గనిర్దేశనంలో పనిచేయాలని తెలిపారు. బూత్‌ల వారీగా గ్రామాలను విభజించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా పనిచేసి బలరామ్ నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రవణ్, ఆకుతోట వెంకన్న, మండల సర్వయ్య తది తరులు పాల్గొన్నారు.




కేటీపీపీలో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి



నవతెలంగాణ- గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం మొదటి దశ 500 మెగావాట్ల ప్లాంట్ లో శుక్రవారం విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. సాంకేతిక లోపంతో బాయిలర్ ట్యూబులు లీకేజీ కావడంతో ఉత్పత్తి నిలిచిపోయినట్లు తెలిసింది. వేసవిలో ఎండల తీవ్రతతో బాయిలర్ ట్యూబులు లీకేజీ కావడం పరిపాటిగా మారింది. సాంకేతిక లోపాన్ని సరి చేసేం దుకు జెన్కో ఇంజనీరింగ్ అధికారులు ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. కాగా 24 గంటల వరకు సాంకేతిక లోపం సరి కానున్నట్లు తెలిసింది.

క్రికెట్ క్రీడాకారులకు దుస్తులు అందజేత



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలో సీసీపీఎల్-(చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్) జయశంకర్ జిల్లాస్థాయి క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్న విషయం విధితమే. పోటీలో పాల్గొన్న డ్రీమ్స్-11 క్రీడాకారులకు ఎంజాల బిక్షపతి స్మారకార్థంగా రేగొండ మండల కేంద్రానికి చెందిన ఎంజాల రాజు ఆధ్వర్యంలో శుక్రవారం గంగాధర రాజు చేతుల మీదుగా క్రీడా దుస్తులను బహూకరించారు. టోర్నమెంటులో క్రీడాజట్టు గెలుపొంది ట్రోఫి విజయతీరాలకు చేరాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు క్రీడా స్పూర్తితో నైపుణ్యాన్ని ప్రదర్శించి గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు కటుకూరి నరేందర్, నేపాలి రాకేష్, బండి రాజు, శివ టీం జట్టు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

'విలాస్‌రావు, మతిన్'కు సత్కారం



నవతెలంగాణ-మహదేవపూర్

మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పార్లమెంట్ నియోజకవర్గంలోని మంథని, ధర్మపురి అసెంబ్లీ నియజకవర్గాలకు సమన్వయ కర్తలుగా విలాస్‌రావు, మతీన్ నియమితులయ్యారు. వారిని శుక్రవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలికోట వరప్రసాద్ స్వగృహంలో సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిభాయ్ రావ రావు, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, ఎండీ అక్బర్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనదారులకు ట్రాఫిక్ పట్ల అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలీసులు శుక్రవారం ట్రాఫిక్ నిబంధనల పట్ల శుక్రవారం వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ట్రాక్టర్లకు ఇతర వాహనాలకు రేడియం స్టిక్కర్లు పెట్టుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ భవాని సేన, కాళేశ్వరం సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

ఏడిపిస్తున్న ఎర్ర బంగారం !

- తెగుళ్లతో తగ్గిన దిగుబడి
- రోజురోజుకు పతనమవుతున్న ధరలు
- దిక్కుతోచని స్థితిలో మిర్చి రైతులు
- ప్రభుత్వం అదుకోవాలని వేడుకోలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఆశించిన దిగుబడి వస్తుందని మిర్చి సాగు చేసిన రైతులకు ఈ ఏడాది నిరాశే మిగిలింది. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట సాగుచేస్తే ఎండు తెగుళ్ల, నల్లి, విల్ట్‌తో పాటు భూగర్భ జలాలు అడుగంటి సాగునీరు అందక దిగుబడి గణనీయంగా తగ్గింది. దీంతో చాలామంది రైతులు పంటను చేలలోనే దున్నేయడం, మరికొందరు పశువులను మే పుతున్న పరిస్థితి. దీనికి తోడు మిర్చి ధరలు అమాం తంగా పడిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కోల్డ్ స్టోరేజీలు సైతం దొరకని పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో మిర్చికి డిమాండ్ లేకపోవడంతో అమాంతంగా ధరలు పడిపోయాయని తెలుస్తోంది.

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో మల్లారం, గాదంపల్లి,కిషన్ రావుపల్లి, పెద్దతూండ్ల, తాడిచెర్ల, నాచారం గ్రామాల్లో దాదాపు 1500 ఎకరాల్లో రైతులు మిర్చి తోటలు వేశారు. తెగుళ్లకు తోడుగా బోర్ మోటార్లు వట్టిపోవడంతో దిగుబడి తగ్గినట్లు రైతులు చెబుతున్నారు. సీజన్ ప్రారంభంలో క్వింటాలు మిర్చికి రూ.21 వేల నుంచి రూ.23 వేల వరకు ఉండగా ప్రస్తుతం క్వింటాలు మిర్చికి రూ.5వేల నుంచి రూ.12వేల వరకు మాత్రమే ఉన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. దీంతో ఎర్ర బంగారాన్ని సాగు చేసిన రైతులకు కష్టాలు తప్పడం లేదు. పూత,కాత దశలోనే పంటకు ఎండు తెగులు, నల్లి,విల్ట్ తదితర వైరస్ లు సోకింది. ఎకరాకు 40 నుంచి 50 క్వింటాళ్లు రావాల్సి ఉండగా 10 నుంచి 15 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల రైతులు వేడుకొంటున్నారు.

దిగుబడి తగ్గింది



మిర్చి సాగుకు ఎకరాకు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టి,ఇరవై ఎకరాల్లో మిర్చి సాగు చేశాను.తెగుళ్ల ఆశించడం,భూగర్భ జలాలు అడుగంటి సాగు నీరు అందక దిగుబడి తగ్గింది. దీనికి తోడుగా ధరలు పడిపోయాయి.కాయలు ఏరినా కూలీలకు కూడా సరిపోయే పరిస్థితి లేదు.చేసేది ఏమి లేక పంట ఉండగానే దుక్కి దున్నాం.

- ఇప్ప మొండయ్య, మిర్చి రైతు

క్వింటాల్ రూ.8 వేలు మాత్రమే

ఆరు ఎకరాల్లో మిర్చి సాగు చేశా.పూత,కాత దశలో ఎండు తెగులు సోకింది.పంట దిగుబడి బాగా తగ్గింది.వచ్చిన దిగుబడిని వరంగల్ మార్కెట్ కు తీసువెళ్లి క్వింటాలు కు రూ.8 వేలకు విక్రయించిన కూలీలకు సరిపోలే,ఓల్డ్ స్టోరేజ్ లోబపెడదామంటే దొరకని పరిస్థితి.



- అద్వాల శ్రీనివాస్, రైతు

ఏప్రిల్ 16న వామపక్షాల సదస్సు

- జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ - ములుగు



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 16న ములుగు జిల్లా కేంద్రంలో జరిగే వామపక్షాల సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ములుగు వామపక్ష పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రతాపరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తుమ్మల వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న రైతాంగ సమస్యలు ఢిల్లీ రైతాంగ పోరాటంలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తిరిగి అమలుపరిచే విధానాన్ని అవలంభిస్తున్నారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడ్లుగా తీసుకొచ్చి కార్మిక హక్కులకు భంగం కలిగిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని, కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ రంగ సంస్థలను అమ్ముతూ కార్పొరేట్లకు అనుకూల విధా నాలను అనుసరిస్తూ దేశాన్ని అప్పుల కుప్పగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని విస్మరించే దిశగా దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ మనువాద సంస్కృతిని ముందుకు తీసుకొస్తున్నారని అన్నారు. ప్రజల హక్కులకు భంగం కలిగించే విధానాలను అనుసరిస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, మండల కార్యదర్శి ఎండిగఫూర్ పాషా, నాయకులు కోర్ర రాజు, సీపీఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, న్యూ డెమోక్రసీ నాయకులు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు ప్రతిభ కనబర్చాలి : సీఐ మల్లేష్ యాదవ్

నవతెలంగాణ-చిట్యాల



గెలుపే లక్ష్యంగా పెట్టుకొని నైపుణ్యాన్ని ప్రదర్శించి గెలుపు కోసం కృషి చేయాలని క్రీడాకారులకు సీఐ మల్లేష్ యాద వ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో సీసీపీఎల్ అధ్యక్షులు చింతల మహేందర్ ఏర్పాటు చేసిన భూపాలపల్లి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంటును టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు సమన్వయంతో క్రీడా స్ఫూర్తితో క్రికెట్‌లో రాణించాలని అన్నారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, శరీర దారుఢ్యానికి, మానసికోల్లాసానికి దోహదపడతాయని అన్నారు. క్రీడల్లో ఆసక్తి ఉన్నవారు గ్రామ, మండల జిల్లా స్థాయిలో ప్రదర్శన కనబర్చాలని సూచించారు. క్రీడలతో పాటు చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా కమిటీ వేల్పుల రాజ్ కుమార్, పిట్టల అనిల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తపల్లి రామ చంద్రమూర్తి, కట్కూరి నరేందర్, తవుటం నవీన్, నేపాలి రాకేష్, రాజేష్, లవన్ బాబు, బండి రాజు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవలందించడమే లక్ష్యం

- ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



స్వచ్ఛంద సేవలందించడమే ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542 లక్ష్యమని ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బండి రాజయ్య, కాళేశ్వరం జోనల్ ఏవైయు అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అన్నారు. సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని గ్రంథలాయనికి బహుజన వారియర్స్, రమాబాయి అంబెద్కర్, సావిత్రి బాయి పూలే,మసి మెరుపు, బారత రాజ్యగం,ఓబీసీలకు అంబెద్కర్ కంట్రీభూషణ్, మహొన్నత బారతీయుడు తదితర మహనీయుల జీవిత చరిత్ర గ్రంథాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహనీయుల జీవిత చరిత్ర గ్రంథాలు ఇంటింటా అందజేయడం, పేద విద్యార్థులకు ఆర్థికంగా విద్యను ప్రోత్సహించడం, మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయడం, వారి జయంతి, వర్ధంతి ఉత్సవాలు నిర్వహించడం, పే బ్యాక్ ది సొసైటీ ద్వారా స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడమే సొసైటీ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏవైయు కాళేశ్వరం జోనల్ ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, ఏడబ్ల్యుఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్, ఏవైయు కార్యదర్శి గుగ్గిళ్ల రాజ్ కుమార్, ఏడబ్ల్యుఎస్ సభ్యుడు రావుల మొగిలి, సొసైటీ సోషల్ మీడియా ఇంచార్జి బిర్నేని అఖిల్, తాడిచెర్ల గ్రంధాలయం నిర్వాహకులు తమ్మిశెట్టి ప్రభాకర్, విద్యార్థి సభ్యుడు పవన్ పాల్గొన్నారు.